

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , శనివారం 07-02-2026 సంపుటి :02 సంచిక : 120 పేజీలు :04 వెల : 3.00


# వార్డుల్లో నాయకుల సందడే..సందడి

మునిసిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రచారం హోరెత్తుతోంది. అభ్యర్థులు గెలుపు కోసం ఓటర్లను ఆకర్శించడానికి రకరకాల ఎత్తులు ప్రదర్శిస్తున్నారు. మైకులు, కళాకారుల ఆట పాటలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

2







3

# తెలంగాణలో పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం

# అదే నిజమైతే రాజీనామా చేస్తా



## సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు

సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 6: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది మృతి చెందిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఆ బాధిత కుటుంబాలకు రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. 'సిగాచి ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా' అని ఛాలెంజ్ చేశారు.

3

# పిటిషన్ కొట్టివేత

## దళపతి విజయ్‌కి షాక్ ఇచ్చిన కోర్టు

చెన్నై, ఫిబ్రవరి 6: దళపతి విజయ్‌కి మద్రాస్ హైకోర్టు షాక్ ఇచ్చింది. విజయ్ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. విజయ్ వేసిన రిట్ పిటిషన్‌పై జస్టిస్ సెంథిల్ కుమార్ శుక్రవారం విచారణ జరిపారు. ఆదాయ పన్ను శాఖకు అనుకూలంగా తీర్పునిచ్చారు.తమిళ స్టార్ హీరో, తమిళగ వెట్రి



2

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# ఆ పిటిషన్ కొట్టివేత




చెన్నై, ఫిబ్రవరి 6: దళపతి విజయ్‌కి మద్రాస్ హైకోర్టు షాక్ ఇచ్చింది. విజయ్ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. విజయ్ వేసిన రిట్ పిటిషన్‌పై జస్టిస్ సెంథిల్ కుమార్ శుక్రవారం విచారణ జరిపారు. ఆదాయ పన్ను శాఖకు అనుకూలంగా తీర్పునిచ్చారు.తమిళ స్టార్ హీరో, తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీ అధినేత దళపతి విజయ్‌కి మద్రాస్ హైకోర్టు షాక్ ఇచ్చింది. విజయ్ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఆదాయ పన్ను పెనాల్టీకి సంబంధించి విజయ్ వేసిన రిట్ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ సెంథిల్ కుమార్ శుక్రవారం విచారణ జరిపారు. ఆదాయ పన్ను శాఖకు అనుకూలంగా తీర్పునిచ్చారు. విజయ్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇంతకీ ఏం జరిగిందంటే 2015 సంవత్సరంలో ఆదాయ పన్ను శాఖ అధికారులు విజయ్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని నెలల తర్వాత విజయ్ ఆదాయ పన్ను రిటర్న్ ఫైల్ చేస్తూ.. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తనకు 35.42 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చినట్లు చూపించారు. అయితే పులి సినిమా కోసం ఆయన తీసుకున్న 15 కోట్ల రూపాయలు ఆ లెక్కలో చూపించలేదని అధికారులు గుర్తించారు. 1.5 కోట్ల రూపాయల పెనాల్టీ వేస్తూ 2022 జూన్ 30వ తేదీన నోటీసులు ఇచ్చారు.

ఆదాయ పన్ను శాఖ అధికారుల నోటీసులకు వ్యతిరేకంగా విజయ్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టులో రిట్ పిటిషన్ వేశారు. సింగిల్ జడ్జి ఈ పిటిషన్‌పై విచారణ జరిపారు. ఆదాయ పన్ను శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా 2022 ఆగస్టు 16న ఇంటీరియమ్ స్టే వేశారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై మరోసారి విచారణ జరిగింది. జస్టిస్ సెంథిల్ కుమార్.. విజయ్ వేసిన పిటిషన్‌ను కొట్టి వేశారు.

# ఆయనే మా అధిష్టానం

యతీంద్ర సిద్ధరామయ్యపై డీకే చురకలు

కర్ణాటకలో ఎలాంటి నాయకత్వ మార్పు లేదంటూ ఎమ్మెల్సీ యంత్రీంద సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శుక్రవారంనాడు స్పందించారు. ఆయనే మా అధిష్టానం అంటూ నవ్వుతూ సమాధానమిచ్చారు.బెంగళూరు: కర్ణాటకలో ఎలాంటి నాయకత్వ మార్పు లేదంటూ ఎమ్మెల్సీ యంత్రీంద సిద్ధరామయ్య (ఫఱఅసతీఖ వాఱసఖుతీఖుఖఱష్ట్ర) చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ (ణఖ రాష్ట్రఱఝుఎబఖుతీ) శుక్రవారంనాడు స్పందించారు. 'ఆయనే (యతీంద్ర) మా అధిష్టానం' అంటూ నవ్వుతూ సమాధానమిచ్చారు. తన తండ్రి సిద్ధరామయ్య ఐదేళ్లూ ముఖ్యమంత్రిగా ఉండేందుకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని యతీంద్ర ఇటీవల మైసూరులో తెలిపారు.

దీనిపై మీడియా అడిగిన్ ప్రశ్నకు డీకే స్పందిస్తూ, అధిష్టానం తరహాలో ఆయన ప్రకటనలు చేస్తున్నప్పుడు దాన్ని ఆమోదిస్తే సరిపోతుందని అన్నారు. 'ఆయనే మా హైకమాండ్, ఆయన ఏమి చెప్పినా నేను హుందాగా గౌరవిస్తాను' అని పేర్కొన్నారు.అధికారాన్ని పంచుకునేందుకు జరిగినట్టు చెబుతున్న ఒప్పందంపై స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే బసవరాజ చేసిన వ్యాఖ్యలపై కూడా డీకే ఆచితూచి స్పందించారు. బసవరాజు కానీ, యతీంద్ర కానీ చేసిన ప్రకటనలపై తాను స్పందించేది లేదని, దీనిపై ఏం చెప్పాలన్నా ఢిల్లీ అధిష్టానమే చెప్పాలని అన్నారు.

100 కాంగ్రెస్ ఆఫీసులకు శంకుస్థాపన

మార్చి నెలలో 100 కాంగ్రెస్ కార్యాలయాలకు శంకుస్థాపనలు

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



**ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్**
**మెట్ పల్లి డీఎస్పీ రాములు**

**తెలంగాణ జీవగడ్డ, మెట్ పల్లి**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో కోరుట్ల పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని మెట్ పల్లి డీఎస్పీ రాములు అన్నారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని కుట్రలు పన్నిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో సి.ఐ లు అనిల్ కుమార్,సురేష్ బాబు,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలి




రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్. పాల్గొన్న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**తెలంగాణ జీవగడ్డ, పెద్దపల్లి**


మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.

# హోరెత్తుతున్న ఎన్నికల ప్రచారం




మునిసిపల్ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గరపడుతున్న కొద్దీ ప్రచారం హోరెత్తుతోంది. అభ్యర్థులు గెలుపు కోసం ఓటర్లను ఆకర్శించడానికి రకరకాల ఎత్తులు ప్రదర్శిస్తున్నారు. మైకులు, కళాకారుల ఆట పాటలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ నెల 11న పోలింగ్ జరగనుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి ముఖ్య నాయకులు తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి స్థానికంగా ఉంటూ ప్రచారం చేస్తున్నారు.కొందరు స్వతంత్ర్య అభ్యర్థులు కూడా ప్రధాన పార్టీలకు ధీటుగా ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతీ మునిసిపాలిటీ గెలుచుకోవాల్సిందే అని ఎమ్మెల్యేలకు, నాయకులకు దిశానిర్దేశం చేయడంతో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పట్టణంలో పట్టు నిలుపుకుంటే కేడర్‌లో జోష్ పెరుగడం వల్ల కేడర్‌ను కాపాడుకుని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సులభం అవు తుందని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు భావిస్తున్నాయి. దీంతో ప్రధాన పార్టీల నాయకులు ప్రచారానికి పదును పెంచుతున్నారుకౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థులు బల నిరూపణకు పోటీ పడి ప్రజలను ప్రచారానికి తీసుకెళ్తున్నారు. ప్రచారానికి వెళ్తే ఒక్కొక్కరు రూ. 200 నుంచి 500 వరకు ముట్టచెబుతున్నారు. మరికొన్నిచోట్ల రూ. 200 ఇవ్వడంతో పాటు చికెన్, బిర్యాని కూడా పంపిణీ చేస్తున్నారు. కార్నర్ మీటింగులకు ఓటర్లను తరలించే కొందరు నాయకులకు వారి గ్రూప్ సంఖ్యను బట్టి రూ5000 నుంచి రూ20000వరకు ముట్టచెబుతున్నారు.ప్రత్యర్థి పార్టీల్లో నాయకులకు డబ్బు, మద్యం ఎరగా వేసి ఎన్నికల్లో గెలుపుకోసం మార్గాలు తయారు చేసు కుంటున్నారు. కోవర్టులను ఏర్పాట్లు చేసుకుని వారి ఎత్తులను చిత్తు చేయడానికి అభ్యర్థులు డబ్బులు ఆశ చూపుతున్నారని సమాచారం. ప్రత్యర్థి అభ్యర్థితో ఉండే ముఖ్యమైన నాయకులు పార్టీ మారకున్నా సమాచారం చేరవేసి వారి ఓటమికి కృషి చేసే వారికి రూ. 50000 నుంచి రూ.లక్ష వరకు ముట్ట చెబుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఓటర్లనే కాకుండా ప్రత్యర్థి పార్టీల నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేసి పార్టీలు మారడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిసింది. ఏదిఏమైనా ఎన్నికల ప్రచారం ఇంకా నాలుగు రోజులే మిగిలి ఉండ డంతో పార్టీలు ఎన్ని ఎత్తులు వేస్తాయో, ఎవరు ఎటు జంప్ అవు తారో ఓటర్ల మనసు ఎలా ఉం టుందో వేచి చూడాలి.

# ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా




**సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 6:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది మృతి చెందిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఆ బాధిత కుటుంబాలకు రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. 'సిగాచి ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా' అని ఛాలెంజ్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా, మరుసటి రోజు మాత్రమే సీఎం వచ్చారన్నారు. కంపెనీ రూ.25 లక్షలు ఇచ్చినా.. రేవంత్ ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు.అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను గుర్తుచేస్తూ మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచుతామని బాండ్ పేపర్‌పై రాసిచ్చినా అమలు కాలేదన్నారు. కళ్యాణ లక్ష్మి కోసం కేసీఆర్ ఇచ్చిన లక్షా 116 రూపాయల కంటే రేవంత్ తులం బంగారం అదనంగా ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఫ్రీ బస్సు పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని.. పురుషుల బస్సు ఛార్జీలను డబుల్ చేశారని విమర్శించారు. ఇస్నాపూర్‌లో గత రెండేళ్లలో గజం రోడ్డు కూడా వేయలేదని, చిన్న డ్రైనేజీ కూడా కట్టలేదన్నారు. కరోనా సమయంలో కేసీఆర్ ప్రజలను కాపాడారని హరీశ్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ లేని లోటు ఇప్పుడు అందరికీ తెలుస్తోందన్నారు. పనులు ఎవరు చేస్తారో గమనించి ఓటు వేయాలని హరీశ్ సూచించారు.బీజేపీని కార్మికులు, పేదల వ్యతిరేక పార్టీ అని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ సీఎం అన్న విషయాన్ని మర్చిపోయి ఏదేదో మాట్లాడుతున్నారని.. సీఎం మాట్లాడే భాష తగినది కాదన్నారు. కేసీఆర్‌ను బూతులు తిడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను జైలుకు పంపాలని చెబుతున్నారని విమర్శించారు. రెండేళ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ సీఎంగా, తాను మంత్రిగా వస్తానన్నారు. అందరి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో డబ్బులు పంచితే తీసుకోవాలని.. ఓటు మాత్రం కారు గుర్తుకే వేయాలని ప్రజలను మాజీ మంత్రి హరీశ్ రావు కోరారు.కాగా.. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పర్యటించిన హరీశ్ రావు.. అక్కడి మహిళలతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. మహిళలతో ముచ్చటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# తెలంగాణలో పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం

**ములుగు, ఫిబ్రవరి 6:**
కేరళ రాష్ట్రంలో అమలు చేసిన కుటుంబశ్రీ మోడల్‌ను అనుసరించి.. తెలంగాణలో కొత్త పథకానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఈ పథకం ద్వారా అత్యంత పేదరికంలో ఉన్నవారిని గుర్తిస్తామన్నారు. తెలంగాణలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కొత్త పథకాన్ని ప్రారంభించనున్నట్టు రాష్ట్ర మంత్రి సీతక్క ప్రకటించారు. కేరళ రాష్ట్రంలో అమలు చేసిన 'కుటుంబశ్రీ' మోడల్‌ను అనుసరించి ఈ పథకాన్ని రూపొందిస్తున్నామని ఆమె తెలిపారు. కేరళలో సర్వే ద్వారా 65 వేల మంది అత్యంత పేదలను గుర్తించి.. వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చినట్లు చెప్పారు. తెలంగాణలోనూ అదే తరహాలో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సర్వే చేయించి.. అత్యంత పేదరికంలో ఉన్నవారిని గుర్తిస్తామని వివరించారు.సర్వే తర్వాత ప్రతి కుటుంబానికి వారి అవసరాలకు తగినట్లు సహాయం



అందిస్తామని సీతక్క చెప్పారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినా చొరవ తీసుకుంటామన్నారు. అంతేకాకుండా.. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలు, శ్రీమంతుల సహకారం తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మార్గదర్శకాలు రూపొందించి కార్యక్రమాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కొత్త పథకం ద్వారా తెలంగాణను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.






# ఫిబ్రవరి 14న అర్జున్ 'సీతా పయనం'



శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై యాక్షన్ కింగ్ అర్జున్ రూపొందిస్తున్న కొత్త చిత్రం 'సీతా పయనం' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై యాక్షన్ కింగ్ అర్జున్ రూపొందిస్తున్న కొత్త చిత్రం 'సీతా పయనం'ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. కన్నడ నటుడు ఉపేంద్ర కుటుంబానికి చెందిన నిరంజన్ హీరోగా నటించగా, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అర్జున్ స్వయంగా దర్శకత్వం వహించడంతో పాటు ప్రత్యేక పాత్రలో నటించడం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. అంతేగాక కన్నడ స్టార్ హీరో, యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా ఓ స్పెషల్ కామియోలో కనిపించనున్నాడు.ప్రస్తుతం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ మూవీని బహుభాషల్లో భారీ స్థాయిలో విడుదల చేయడానికి మేకర్స్ సిద్ధమయ్యారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. సినిమాటోగ్రఫీని జి. బాలమురుగన్ అందించగా, డైలాగ్స్‌ను సాయి మాధవ్ బుర్రా రాశారు. యాక్షన్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ చేశారు.ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు సోషల్ మీడియాలో మంచి స్పందనను అందుకోవడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. తాజాగా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఔట్ అండ్ ఔట్ ఫ్యామిలీ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకుని కుటుంబ సంబంధాల నేపథ్యంలో రూపొందింది. కాగా ఈ చిత్రం 'సీతా పయనం' ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుండగా త్వరలోనే ట్రైలర్ విడుదల చేయనున్నారు.